# అభివృద్ధే మా ధ్యేయం


- కులమత బేధాలు లేకుండా పాలన
- అన్నివర్గాల సంక్షేమానికి కృషి
- పదేండ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాలనీ, మైత్రినగర్‌లో ప్రచారం



కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ప్రచారానికి భారీగా హాజరైన మహిళలు



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

హబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 4 : మిషన్ భగీరథ రాక ముందే భగీరథ కాలనీకి తాగునీరు అందించామని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 22వ వార్డు పరిధిలోని బీకే రెడ్డి కాలనీ, మైత్రినగర్‌తోపాటు విఘ్నేశ్వర కాలనీలో మాజీమంత్రి పి. చంద్రశేఖర్, మైనార్టీ నాయకుడు సయ్యద్ ఇబ్రహీంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో వేలాది మంది ప్రజలు హాజరై మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఘన స్వాగతం పలికారు. భగీరథకాలనీలో ఓపెన్ టాప్ ప్రచార రథం నుంచి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు కులం, మతం పిచ్చి లేదని, కేవలం అభివృద్ధి, సంక్షేమమే ఎజెండా అని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్లలో మహబూబ్‌నగర్ రూపురేఖలు మార్చామని, సుందర పట్టణంగా తీర్చిదిద్దామన్నారు. విద్యావ్యవస్థ బలోపేతంతోపాటు, ఐటీ పార్కును అందుబాటులోకి తెచ్చామని మంత్రి తెలిపారు. ఇక్కడే హన్వాడ సమీపంలో ఫుడ్‌పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. గతంలో భగీరథ కాలనీ రోడ్లు లేక దుర్గంధం వెదజల్లేదని గుర్తుచేశారు. గతంలో పనిచేసిన నాయకులు కనీసం పట్టించుకోలేదన్నారు. యువత, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రికి రాత్రి పార్టీలు మారి టిక్కెట్లు తీసుకొచ్చిన నాయకులు ఎన్నికల తర్వాత కనిపించకుండా పోతారని, అలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ఘన విజయం సాధించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు జనవరి తర్వాత పింఛన్ పెరుగుతుందని తెలిపారు. వార్డుల్లో తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రొట్టెలు చేసే వారు, పండ్ల వ్యాపారం చేసే మహిళలను కలిసి బీఆర్ఎస్ బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్ సుష్మిత, నాయకులు ప్రభాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**బీకే రెడ్డి కాలనీని దత్తత తీసుకుంటా..**

బీకేరెడ్డి కాలనీ అభివృద్ధి కొందరి వల్ల కుంటుపడిందని, తానే కాలనీని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బీకేరెడ్డి కాలనీలో ప్రచారంలో మంత్రి మాట్లాడారు. మహిళలు మహిళలు పెద్ద ఎత్తున మంత్రికి స్వాగతం పలికారు. అంతకుముందు బీజేపీ నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, షబ్బీర్,నయీమ్ తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్‌లో శనివారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకుడు ఇబ్రహీం, చిత్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# కేసీఆర్ అంటేనే భరోసా



గోప్యానాయక్‌తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

- ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట) నవంబర్ 4 : అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నెంబర్‌వన్ స్థానంలో ఉన్నదని, సీఎం కేసీఆర్ అంటే ప్రజలకు భరోసా, నమ్మకమని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నచింతకుంట మండలంలోని బండర్‌పల్లి, లాల్‌కోట, పర్దీపూర్, గోప్యానాయక్‌తండాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, మహిళలు ఎమ్మెల్యే ఆలకు ఘనస్వాగతం పలికారు.గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. ఈనెల 6వ తేదీన దేవరకద్రలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వరి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాము పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. దేవరకద్ర మండలంలోని బస్వాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్, బాబు, మొగిలయ్య, శ్రీనివాస్, ఆంజనేయులుతోపాటు,లాల్‌కోటకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు అనిల్, రమేశ్, సూరి, గోపాల్, చంద్రయ్య, బండర్‌పల్లికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ వెంకటయ్య, రామకృష్ణ, నర్సింహులు, యాదయ్య, బాలకృష్ణ, మోహన్, బీజేపీ నాయకుడు సత్యనారాయణ, కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకుడు నాగయ్యగుప్త, మాజీ ఎంపీటీసీ మన్నెంతోపాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టకాలమే

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిడ్జిల్, నవంబర్ 4 : కాంగ్రెస్ సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, వారిని నమ్మితే కర్ణాటక ప్రజల మాదిరి మనల్ని కూడా రోడ్డున పడేయడం ఖాయమని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కంచన్‌పల్లి, బైరంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో డుప్పుచప్పులతో, మంగళహారతులతో.. బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు, పల్లెలకు బీటీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేశామన్నారు. గ్రామాల్లో మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు నీళ్లు, మిషన్‌భగీరథతో ఇంటింటికీ తాగునీరు అందించామన్నారు. ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలు అందాలంటే మళ్లీ బీఆర్ఎస్ సర్కారే రావాలన్నారు. సీఎం కేసీఆర్ ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందన్నారు. పాలమురు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో మిడ్జిల్ మండల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సుధాబాల్‌రెడ్డి, బాలు, శ్రీనివాసులుగుప్త, నారాయణరెడ్డి, జైపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, జగన్‌గౌడ్, శంకరయ్య, రవికుమార్, శేఖర్‌రెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 4 : అన్నివర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎంతో కృషి చేసిందని, గులాబీ పార్టీ గెలుపు కోసం ముదిరాజ్‌లు పాటుపడాలని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ధన్వాడ, మరికల్ మండలాలకు చెందిన ముదిరాజ్‌లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఏకతాటిపై నిలబడి బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. మత్స్యకారుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. వలలు, వాహనాలు అందించడంతో పాటు చెరువులను నింపి చేపపిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముదిరాజ్‌ల అభ్యున్నతికి గతంలో ఏ ప్రభుత్వాలు పని చేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దఎత్తున పాటుపడిందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నియోజ కవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దేవరి మల్లప్ప, జెడ్పీటీసీ రాములు, కోయిల్‌కొండ మాజీ జెడ్పీటీసీ విద్యాసాగర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు సంపత్, శేఖర్, శ్రీనివాస్, సచిన్, నారాయణ, భగవంతు, రఘు, మల్లేశ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిక..**

ధన్వాడ మండలం మందిపల్లి, దామరగిద్ద మండలం వత్తుగుండ్ల, బాపన్‌పల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు 550 మంది శనివారం బీఆర్ఎస్‌లో చేరారు.ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు.మందిపల్లికి చెందిన ఎడవెల్లి వెంకటయ్య,వెంకట్‌రెడ్డి, కృష్ణ,గోపాల్‌తోపాటు 150 మంది,దామరగిద్ద మండలం వత్తుగుండ్లకు చెందిన ఆంజనేయులు,హన్మంతు,తిర్మలయ్య,బాలప్పలతోపాటు మరో 200 మంది,బాపన్‌పల్లికి చెందిన 200 మంది నాయకులు,కార్యకర్తలుబీఆర్ఎస్‌లో చేరారు.



ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# కార్యకర్తల పాత్ర కీలకం



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తల పాత్ర కీలకమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మక్తల్ మండలం భూత్పూర్‌కు చెందిన బీజేపీ నాయకులు ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ విజయానికి కార్యకర్తలే పట్టుగొమ్మలని, పార్టీకి, ప్రజలకు మధ్య వారదిలా పనిచేసి విజయానికి కృషి చేయాలన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందని, అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చి చేరుతున్నారన్నారు. ఎన్నికల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీలు ముగియగానే కనిపించకుండా పోవడం ఖాయమన్నారు. అటువంటి వారిని నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధికి బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాగనూరు మండలానికి చెందిన 150 మంది బీర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గుప్త, మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, నాయకులు భీంసేన్‌రావ్, రాఘవేందర్‌రెడ్డి, చెన్నయ్యగౌడ్ ఉన్నారు.